— పూర్ణ

"స్పోర్ట్" అన్న కేకతో రూములో వాచి రిపేరు చెయ్యబోతున్న రామం తలుపు దగ్గరకు వెళ్ళాడు. ఈ లోపునే తలుపు సందులోంచి ఉత్తరం వచ్చి కాళ్ళ దగ్గర పడింది. దాన్ని చేతులోకి తీసుకుని ఇలా చదివాడు:

"బాబూ! ఎన్ని ఉత్తరాలు రాసినా నువ్వు రాలేదు. పిల్లలంతా నిన్ను మాడ్డా లనుకుంటున్నారు. ముఖ్యంగా మన భూమి ఒకటి తణఖా పెట్టవలసివచ్చింది. దానిమీద నీ సంతకం కావాలంటున్నాడు సుబ్బిశెట్టి. ఫరవాలేదయ్యా అంటే వినడు. అందువల్ల ఈ ఉత్తరం చూసిందే తడవుగా నువ్వు రావాలి.

ఇట్లు,
మీ నాన్న
వెంకటరామయ్య."

ఉత్తరం చూసి తల తిరిగినంత పన్నైంది రామానికి. ఏమిటీ, మళ్ళా భూమి తణఖా పెడుతున్నారా? ఏమి టంత అవసరం వచ్చింది? ఊరిలోకెల్లా ఎక్కువ డబ్బున్న తమకి, ఎవడో భూమి మీద డబ్బు అప్పియ్యడమా?

స్టౌ మీంచి ఉడికిన అన్నం దించేసి స్టౌ ఊదేశాడు. వాచీ తీశాడు. డిఫె క్టేమీ తెలియడం లేదు. ఛ ఛ! ఆలోచనల్లో ఉన్నప్పుడు మెకానిజమ్‌మీ దసలు బుర్ర వెళ్ళదు. జాగ్రత్తగా దాన్ని గూట్లో పెట్టి, లైటు వేసి పుస్తకం తీశాడు. మనస్సంతుష్టికోసం పుస్తకం వేపు చూస్తున్నాడు గాని, తన దృష్టి ఆలోచనల్లోనే ఉంది. ఏభై రూపాయ లతో ఈఊరు మొదటిసారిగా చేరుకున్న తను, కొంతమందికి ప్రైవేట్లు చెప్పే వాడు మొదట్లో. వాళ్ళలో ఇంజనీరు గారి అబ్బాయి ఒకడు. కాస్త పరిచయం పెరిగిన తరవాత తన పరపతివల్ల ఆ ఇంజనీరుగారే తన కీ ఉద్యోగం చూపిం చారు. తను అన్ని ప్రైవేట్లూ మానే శాడు. గాని, వాళ్ళబ్బాయికి మాత్రం మామూలుగానే వెళ్ళి చెబుతూండేవాడు. ఆరు వెలలపేటు పాయంకాలాలు ఇ

వాచ్ షాపులో జీతం లేకుండా పనిచేసి వాచి రిపేరింగ్ నేర్చుకున్నాడు. ఇప్పుడు అనే రోజుకి ఒకటీ, రెండూ వాచీలు రిపేరు చేస్తూ ఉంటాడు.

తన పరధ్యానం వల్ల చేతిలో హిస్టరీ పుస్తకం దారి పడింది. దాన్ని చేతుల్లోకి తీసుకొని చెంపచ్చిన పేజీ తీశాడు. అది మొగలు పతనానికి ఔరంగజేబు ఎంత వరకూ కారకుడన్న ప్రశ్న. ఎందుకో తనకు తెలియకుండానే నవ్వు వచ్చింది. అవును! మొగలు సామ్రాజ్య పతనానికి ఔరంగజేబే బెందుకు కారకు డయ్యాడు? అలని తండ్రి షాజహాను కొన్ని కోట్ల రూపాయలు కేవలం వినోదానికి తగలేశాడు. కేవలం తాజ్‌మహాల్ కట్టడానికే ఇరవై రెండు కోట్లు ఖర్చుపెట్టాడు గదా! ఖజానా పూర్తిగా దివాలా ఎత్తిన పరిస్థితిలో ఉంటే ఎంత సమర్థుడైనా ఏం పాలన చెయ్యగలడు? తండ్రులు బాధ్యతలేకుండా, రేగటి సంగతి ఆలోచించకుండా డబ్బు ఖర్చుపెడితే పిల్లల పరిస్థితి అలాగే ఉంటుంది. గాఢంగా నిట్టూర్చాడు.

ఏ పని చేద్దామన్నా కన్‌సెంట్రేషన్ కుదరడం లేదు. పోని భోజనంచేసి చదువుకుందామని కంచం ముందు కూర్చున్నాడు. కంచంలో అన్నం కలిపి నోట్లో పెడుతున్నాడు గాని, ఆలోచనలని మింగలేకపోతున్నాడు. 'భూమి తణఖా పెట్టడ మెందుకు చెప్మా? సీత పెళ్ళి గాని కుదరలేదు కదా? రాధ పెళ్ళిని పెట్టారు కదూ తణఖా పన్నెండువేలకి మంచి దాన్యం పండే భూమిని? అది మిగిలేదేం లేదు, చెయ్యడం లేదు. పోని అమ్మేద్దాము. అమ్మేసి అప్పు తీర్చేస్తే, మిగిలిన డబ్బు ఎంతో అంత ఎస్తుంది కదా అంటే వినరు కదా? మనల్నుడు కాబట్టే వెయ్యి రూపాయలు కట్టడంతో సరిపోయింది అంటూంటారు నాన్న. మరి పన్నెండు వేలు ఏం ఖర్చు పెట్టారో?' అనుకున్నాడు కంచంలో చెయ్యి కడుక్కుంటూ. భూమి తణఖా పెట్టడమూ అంటే దాని మీద వచ్చే ధాన్యం ఇరవై పుట్లూ బంద్ అన్న మాటే కదా?

పుస్తకం తీసినా, చదువుమీద దృష్టి లేదు. పుస్తకం మూసేసి పక్కమీద పడుకోవాల్సొచ్చింది.

తను స్కూలు ఫైనల్ పాసైన రోజుని తండ్రితో — "నాన్నా! నేను పి. యు. సి. లో ఎమ్. పి. సి. గ్రూపు తీసుకుంటున్నాను" అన్నాడు, ఆయనతో కూటు పీఠిలోకి దారితీస్తూ. ఆయన ఒక్క క్షణం తన ముఖంలోకి చూచి, "అబ్బాయీ! నీకు లాగే నేను తొమ్మిది మంది తమ్ముళ్ళు చెప్పించడం, పెళ్ళిళ్ళు చెయ్యడం చెయ్యాలి గదా" అన్నారు. గోపి పుట్టిన తరవాత పెద్ద మామయ్య— "ఇప్పటికే అయిదుగురయ్యారు. వేసక్టమీ చేయించుకో, బావా" అనేవం, "నా కా ఆపరేషన్ అంటే భయం" అని నాన్న గారు చెప్పడం; ఆ తరవాత ప్రతి పిల్ల పుట్టినప్పుడూ ఇద్దరికీ చిప్పు వాగ్వివాదం జరగడం గుర్తుకు వచ్చింది. ఎందుకు వాళ్ళలా ఘర్షణ పడేవారో అప్పు డర్థం కాలేదు. ఇప్పు డవుతూంది. "అందుచేత ను వ్వే పట్నంలోనో ఉంటూ చదువుతే నీకు నెలనెలా నూరో, రెండు వందలో నేను పంపలేను, బాబూ!" అన్నాడు తండ్రి, కాణా మీద కూర్చుంటూ.

"పోనీండి! ఇంటిదగ్గర్నించి కొద్దిగా బియ్యమూ, అవీ తీసుకుపోయి వండుకు తింటూ చదివితే ఖర్చు తగ్గుతుంది. మీ రెంత పంపినా నేను సర్దుకుని చదువగలను." అత్రతగా అన్నాడు రామం, తండ్రికి కొంచెం దూరంగా కూర్చుంటూ.

"లేదు, బాబూ! వెంటనే ఇద్ద రాడ పిల్లలు ఎదిగి వచ్చారు పెళ్ళికి. అని ముందు చెయ్యాలికదా? ఈ పరిస్థితులో నిన్ను చదివించడం కష్టం. నువ్వు మెల్లగా ఎక్కడోనా చిన్న ఉద్యోగం చూసుకుంటే ..."

"చిన్న ఉద్యోగం ... ఉద్యోగం ... ఉద్యోగం." చెవుల్లో గింగురు మంటున్నాయి అవే మాటలు. ఒకసారి పెద్ద మామయ్య — "బావా! నువ్వు బాగా ఆస్తిపరుడివే. కాదనడం లేదు. కాని, దానికి సాయం చిన్నదో, పెద్దదో ఉద్యోగం ఉంటే వేడినీళ్ళకి చన్నీళ్ళు తోడుగా ఉంటుంది. ఆ సీతారామయ్య దగ్గర పనిచేస్తే నూరు రూపాయల దాకా ఇస్తాడు కదా?" అని అంటే ఈయనే— ఈయనే రారాజువ్వలా లేవలేటూ? "ఏమోయ్! నువ్వు ఒంటిమీద తెలివి ఉండే మాట్లాడుతున్నావా? నీలా మొల తాడు లేనివాణ్ణి కానోయ్ ఒకడి కింద పనిచెయ్యడానికి. నీలుకి ఏడెనిమిది గరిసెలు ధాన్యం ఎచ్చే భూస్వామినోయ్!" అని ఉక్రోషంగా అనడం జ్ఞాపకం వచ్చింది.

'మరి నేనో?' ప్రశ్నించుకున్నాడు రామం. 'నాన్నగారంటే పది గరిసెల ధాన్యానికి అధిపతి. నువ్వుమాత్రం అందులో తొమ్మిదో వంతుకో ఇంకా తక్కువకో అధిపతివి. అందుచేత నువ్వు ఉద్యోగం చేసి తీరాలి' అంది అంతరాత్మ.

"ఏమిటి, బాబూ, ఆలోచిస్తున్నావు? నిన్ను చదివించలేని ఈ తండ్రి విస్మృతి యత మీద కోపమా? మీ అమ్మకి ఖంచేనోయ్. అనుకున్నది అయిపోవాలంటుంది. ఏ ఆస్తీ లేకపోయినా, చస్తూ స్పది మేస్టరు గిరీ అయినా తన అన్న కొడుకుని పెద్ద చదువులు చదివిస్తున్నాడంటుంది. ఏమీలేని పిల పైడయ్య కొడుకు చదువు ప్రయత్నాలు చేస్తున్నాడంటుంది. మనం ఊరికల్లా పెద్ద భూస్వాములం కదా? మనమే పిల్లల్ని చదివించకపోతే మరెవరు చదివించగలరంటుంది. ఇదంతా వాళ్ళ అన్న బోధ. అతనికి ఒక్క కొడుకు కనక చదివించేస్తున్నాడు. మనకి ఏడెనిమిది గరిసెల ధాన్యం, ఏడాదికీ పరిపడా ఎప్పులూ పండేనా ఇంటి ఖర్చుకే చాలవుగదా? ఈ విషయాలన్నీ అడవాళ్ళకెం తెలుస్తాయి, చెప్పు? అవిడకి సచ్చుచెప్పడం నీ ఒక్కడికే వచ్చు. అందుచేత నాకు మాటరాకుండా ను న్వీ చదువు ఆపి ఉద్యోగంలో ప్రవేశించాలి" అని ఆయనంటే తనమీ సమాధానం ఇయ్యలేక పోయాడు.

తెల్లవారుఝామున అలారమ్ కొడితే తెలివి వచ్చింది. లైటు వెలుగులోనే ఉంది. అరే! తను లైటార్పడం మానేసే నిద్రపోయాడా? కళ్ళు మండుతున్నాయి. బద్ధకంగా లేచి కాలకృత్యాలూ అవీ తీర్చుకుని, గ్లాసుడు కాఫీ చేసుకుని తాగాడు. వెంటనే రెండు జతల బట్టలు లోక సంచిలో వేసుకుని, మరో జత బట్టలు శుభ్రంగా ఇస్త్రీచేసి కట్టుకుని, ఆఫీసుకి లీవు లెట రిమ్మని పక్కింటి కుర్రాడి కిచ్చి, వాచీ గల వాళ్ళు వస్తే, ఊరి నించి వచ్చిన తరవాత రిపేరు చేసి ఇస్తానని చెప్పమని ఆ కుర్రాడికే చెప్పి, లాడ్జికి తాళం వేసి సరాసరి బస్సుకి వచ్చేశాడు.

టిక్కెట్టు తీసి బస్సులో కూర్చున్నాడు. వెంటనే ఆ ఊహలు కూడా వచ్చి తన మనసులోనే కూర్చున్నాయి. "అమ్మా! నాకు కాలేజిలో చదవాలని లేదమ్మా! ఏదైనా ఉద్యోగం చేస్తూ ప్రైవేటుగా చదవాలనుంది" అని ఆ రాత్రే తల్లితో చెపితే— "అదేంట్రా, నాన్న, నువ్వు సంపాదించి పొయ్యడపోతే జరగని కొంపా? నీకు ఫీజులు పెట్టి, పుస్తకాలు కొనలేని వాళ్ళమా? నువ్వు కాలేజీలోనే చదవర." అంది. "అది కాదమ్మా. నాకు చదువుతోపాటు ఎక్స్‌పీరియన్స్ కూడా సంపాదించాలనుంది" అంటే అవిడ మరి మాట్లాడలేక పోయింది. ఇస్సగుడూంటు. నుళ్ళు కదుతూంది. దిగేవాళ్ళు దిగుతున్నారు, ఎక్కేవాళ్ళు ఎక్కుతున్నారు. రామ ఎకిపోవాలా లెరస్తేగా?

ఒక్కట్టు అప్పు ధాన్యమూ వస్తేనే ఇంటి ఖర్చుకి సరిపోదు పడేవారు గదా? రాధ పెళ్ళయిన రెండేళ్ళకూ మరో రెండు భూములు ఉంచా పెట్టేశారు కదా? మరి వాటిమీద ఏంటరెస్టు లేదే ఇప్పు డెలా సరిపోతున్నాదో? గాఢంగా నిట్టూర్చాడు రామ. ఉస్సగింది. 'నెంటూపురం' అన్న కండక్టరు కేకలో తలెత్తి చూసి సంచీ పట్టుకుని బస్సు దిగాడు. బస్సు దగ్గరికి వాళ్ళగారు, రవి, గోపాల్, విజయ, నీల వచ్చారు. అందరూ ఒకేసారి తన్ని చుట్టుముట్టారు. రవి చేతిలో సంచీ అందుకున్నాడు. కొంతదూరం నడిచిన తరవాత — "ఏం, ఇప్పుడు భూమి తణఖా పెట్టడంవలనేనా ఏమైనా ఏం వచ్చింది, నాన్నగారూ?" అన్నాడు స్వరం తగ్గించి. "ఏముంది, బాబూ! ధాన్యంతగ్గిపోయాలు కాబట్టి ఇంటి ఖర్చుకే సరిపోతున్నాయి. ఇదివరకంటే కొన్ని అమ్మేసి బట్టలూ వగైరా తీసేవాణ్ణి. దీనికి కొన్ని బట్టల అప్పు తీర్చాలి. అట్లతదియకి బట్టలు తియ్యాలి. పిట్టయిటకి కనీసం రెండు మూడు వేలైనా ఉండాలికదా?" అన్నారు ఆయన.

ఇంట్లోకి అడుగు పెడుతూంటే వీధి హాల్లోనే కనిపించాడు అంజనేయులు. "ఓహో బావా! వచ్చేశావేమిటి!" పలకరించాడు. "మీ రిక్కడేటన్నారా! సెలవలయి పోలేదా?" అడిగాడు రామం అగి. "నేనవ డర్టీ జాబ్ — రిజైన్ చేసేశానోయ్!" అన్నాడు చిద్విలాసంగా నవ్వుతూ. "ఏమిటీ ఈ ఉద్యోగం గూడానా! అయినా, మీ రు చాలా తెలివి తక్కువ పని చేశారు. ఇలా మాటి మాటికి ఉద్యోగాలు వదిలేసి ఏం చేద్దామని?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అదీ ఓ ఉద్యోగమేనోయ్! కట్టు మోసేపని—బ్రాహ్మడు చెయ్యి దగ్గ పని కాదోయ్" అన్నాడు ఆంజనేయులు.

"ఇంకా ఆ తరతమా లెక్కటున్నాయండి! అయినా, పోస్టల్లో ఉద్యోగం అంటే రోజర్లో వదిలేసే తెలివి తక్కువ వాణ్ణి నే నెక్కడా చూడలేదు. అయినా, మన చదువుల కింతకన్నా కలెక్టరు గిరీ వస్తుంది అనుకున్నారా!" అంటూ ఇంట్లోకి వెళ్ళి పోయాడు.

కాళ్ళు చేతులూ కడుక్కుని, వంటింట్లో పీట వాల్చుకు కూర్చున్నాడు.

ఎంత దూరం

పొగడ్తలకు, సత్యానికి ఎంత దూరం! మనిషి చనిపోయేవరకు అవి రెండూ కలవవు. పొగడ్తలకు మురిసిపోయేవాడు వెనుతిరిగి చూచి సత్యాన్ని గుర్తించలేడు.

—లోవెల్

అమ్మ ప్రయాణపు కబుర్లు అడుగుతూ కాఫీ, టిఫినూ ఇచ్చింది. ఆ మాటా, ఈ మాటా అయిన తరవాత— "ఒరేయ్! ఆ పగలు ఎవరి దగ్గర దాచాలో కనుక్కుని ఒక్కసారి తేరా! దసరాకి కూడా తలేదు. ఆయన కంతా బద్ధకమే. మళ్ళీ అట్లతదియ అయిపోయిన తరవాత దాచే మందాం" అంది.

"నగ లేమిటి — దాచడ మేమిటి?" అన్నాడు ఉలిక్కిపడి.

"మరేం లేదురా! అసలే మనది పల్లెటూళ్ళు ఊరు కదా— బంగారం ఇంట్లో ఉంటే ప్రమాదమని ఎవరి దగ్గరో దాచి పెట్టారు. వాళ్ళని ఒక్కసారి అడుగు. మళ్ళీ ఇచ్చేద్దాం" అంది.

కాని, ఈ విషయంలో కూడా నాన్న అమ్మ దగ్గర ఏదో దాచేరేమో అని అనుమానం కలిగింది రామానికి.

సాయంత్రం తనూ సుబ్బిశెట్టి కొట్టుకి బయలుదేరాడు తండ్రితోపాటు. దారిలో కదిపాడు నగల సంగతి. "డబ్బవసరమైతే పెట్టాను." గంభీరంగా అన్నారాయన. "మరెందుకు అమ్మతో అలా చెప్పారు?" ఉక్రోషంగా అడిగాడు. "ఆడవాళ్ళకి అన్ని విషయాలూ తెలియకూడదు" అన్నారాయన అదో ధోరణిలో. 'అవును. ఆడవాళ్ల కన్ని విషయాలూ తెలియక పోబట్టే ఇల్లు ఇలా ఉంది. లేకపోతే ఇంత డబ్బు లేని టైములో భూమి తాకట్టు పెట్టేనా అట్లతదియ అమ్మ బట్టలు తియ్యమంటుందా?' అనుకున్నాడు మనసులో.

"రండి, పంతులుగారూ, రండి. ఎప్పుడొచ్చారబ్బాయిగారు?" తెచ్చి పెట్టుకున్న ఆప్యాయతతో పలకరించాడు సుబ్బిశెట్టి. తనకి బదులు నాన్నే జవాబు చెపుతున్నారు. రామానికి ఒళ్ళు కాలుకి వస్తున్నాది. చిన్నప్పుడు ఇతని కొట్టు మీద ఏ సరుకు కొన్నా తూకాలు తగ్గించేవాడు. పుప్పిసరుకు, సైగా ధర ఎక్కువ. అవన్నీ తను ఎత్తి చూపి, ఇలా అయితే నీ కొట్టుమీద కొనవని ఖచ్చితంగా చెపుతాడని తన్ని చూసి కళ్ళలో నిప్పులు పోసుకునే వాడు. ఇప్పు డలాటి వాడి దగ్గరన్న మాట అప్పు తీసుకుంటున్నాడు! తణుకా పెట్టింది ఎనిమిది వేలకైనా, పాత అప్పులూ, కొత్త అప్పులూ అన్నీ తీర్చగా చేతిలో పడ్డది మూడు వేల ఒక వందా చిల్లర అని తెలిసేసరికి ఒళ్ళు కంపర మెట్టింది. వాళ్ళు ఎక్కడెక్కడ పంతకం చెయ్యమన్నారో అక్కడ చేసేశాడు. ఈ కుటుంబాన్ని మార్చాలి. మార్చి తీరాలి. లేకపోతే రెండేళ్ళలో దివాలా తియ్యడం ఖాయం అనుకున్నాడు దారిలో.

"ఊళ్ళో సెంటర్ పెట్టారుట. కుట్టుమిషనూ వేర్వడానికి జి. ఎస్. నీ కూడా ఇచ్చారుట" అన్నాడు, వెల్ల కిలా చూచుని డిటెక్టివ్ పుస్తకంలో తినవెళ్ళపోయిన సీతని తట్టి. "ఆఁ" అంటూ లేచి కూర్చుని, "అవునట" అంది. "నేర్చుకుంటున్నావా?" అన్నాడు. "ఖలేజాడి వస్తయ్యా! నా కెందుకు? జాకెట్టు కుట్టి పావలా సంపాదించ వలసిన స్థితిలో మనం లేము కదా?" అంది. "దాని కే ముందమ్మా! అర్థ చేతిలో ఉంటే మంచిదిగా" అన్నాడు. ఒక తెలివి తక్కువ వాణ్ణి చూసి నవ్వినన ట్టొక నవ్వు నవ్వి పుస్తకం పట్టుకుని లోపలి కెళ్ళిపోయింది.

అప్పుడే ఇంట్లో ప్రవేశిస్తున్న రవి నాపి, "ఏరా, నాలు గంటలకి ఇల్లు వదిలిగ వాడివి ఎనిమిదైనా ఇంటికి చేరుకోవాలని తెలియదూ? పగలల్లా చదువుతున్నానా అంటే అదీ లేదు. ఏం, ఈసారేనా పాసవ్వాలని లేదా!" అని నిలదీసి అడిగాడు. "పాస్సే, అన్నాయ్! చదివేసి పాస్పైన వాళ్ళందరికీ ఉద్యోగాలు పుట్టేస్తే చచ్చాయి గనకనా నేను పాసు కాలేదనుకుందికి." మొండిగా సమాధా మిచ్చి లోపలి కెళ్ళిపోయాడు. 'అబ్బో! పాకం మదిరి పోయిందే! సరిఅయిన కంట్రోలు లేకే ఈ వెధవాయి ఇలా తయారయ్యాడు. నాన్నగారు పిల్లల గురించి పట్టించుకోరు. అమ్మ నోరెత్తదు. కాబట్టే వీ డిలా అచ్చు వేసిన అబోతయ్యాడు' అనుకున్నాడు రామం. ఇంక ఇక్కడ ఒక క్షణం ఉండడం దండగ అనుకుని, మర్నాడు తెల్లారి బయలుదేరి విశాఖపట్నం వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం వాచీ తీశాడు. డిఫెన్సేమీ కనిపించడం లేదు. అలాగని వర్క్ చెయ్యడం లేదు. 'ఏమిటి చెప్మా!' అలోచనలో పడ్డాడు. ఓహో! డస్ట్ పట్టింది, అయిలింగ్ చేస్తేనో? అనుకున్నాడు. అన్ని పార్టూస్ విడదీసి కిరసనాయిలులో కడిగి, ఆ తరవాత కొబ్బరినూనెతో శుభ్రం చేసి గుడ్డ వేసి తుడిచి, ఏ పార్టక్కడ అమర్చాడు. బాగా పని చేస్తూంది. అవును, ఓవరాయిలింగ్ చేస్తే ప్రతి పార్టూ బాగా పని చేస్తుంది అనుకున్నాడు.

* * *

వెంకట్రామయ్యగారు వాలుకుర్చీలో కూర్చుని పోస్టుమన్ తెచ్చిన ఎక్స్‌ప్రెస్ డెలివరీ కార్డుని పంతకం చేసి లీసుకున్నారు.

"నాన్నగారికి,

నమస్కారములు. అక్కడినుంచి వచ్చేసరికి మా ఆఫీసులో వెయ్యి రూపాయలు నేనే తీసేసేనని అపవాదు పుట్టింది. దానితో అసలే పెంపరరీ ఉద్యోగమేమో ఉంటుందో, ఊడుతుందో తెలియదు. ఆ వెయ్యి రూపాయలూ కట్టి, మరో వెయ్యి రూపాయలు లంచం ఇస్తే ఉద్యోగం నిలుస్తుందని నాకు ఉద్యోగమిప్పించిన ఇంజనీరుగారు రంటున్నారు. ఆ తరవాత మీ ఇష్టం.

ఇట్లు,
రామం."

ఉత్తరం చదవగానే రెండు వేల రూపాయలు పట్టుకుని విశాఖపట్నం వెళ్ళారు వెంకటరామయ్యగారు. ఇద్దరూ పలిసి ఇంజనీరుగారి ఇంటికి వెళ్ళి ఆ డబ్బు అతని కిచ్చి మాట్లాడారు. ఆ డబ్బు తీసుకొని, "ఫరవాలేదు. అబ్బాయి ఉద్యోగం పోకుండా నే చూస్తాగా" అని హామీ ఇచ్చిన మీదట తృప్తిగా బస్సెక్కి వెళ్ళిపోయారు వెంకటరామయ్యగారు.

మరో నాలుగు రోజుల్లో అన్నయ్య ఉత్తరం రాశాడు అని పిల్ల లేవరో ఉత్తరం అందుకుని తండ్రి కిచ్చారు.

"నాన్నగారికి,

నమస్కారములు. నా ఉద్యోగం పోయింది. మరి వెయ్యలేదు. మరో దానికి ట్రై చేస్తున్నాను. రెండువేల అయిదు వందలు లంచమిస్తే మంచి ఉద్యోగం దొరుకుతుంది. అయిదు వందలు జీతం. ప్రస్తుతం నా భర్చులకి డబ్బు కావాలి. అందుచేత వెంటనే మూడువేలు పంపవలెను. ప్రస్తుతం నే విక్కడి నుంచి కదిలితే ఈ ఉద్యోగం మరొకరి కిచ్చేస్తారేమో! అందుచేత నేను కదలడానికి వీలుపడదు. డబ్బు మీరే తెండి.

ఇట్లు,
రామం."

ఉత్తరంచూసి తల తిరిగినంత పనైంది వెంకటరామయ్యగారికి. ఆ రెండు వేలూ పోయినా, ఉద్యోగం నిలవలే దన్న మాట. మళ్లా ఈ రెండువేలా అయిదు వందలూ ఇస్తే మాత్రం ఉద్యోగం వస్తుందా? వస్తేమాత్రం తను చాలా అదృష్టవంతుడే. నెలకి రెండువందలనే బాబు తప్పకుండా పంపిస్తాడు. మూడు వేలూ ఒక్క దెబ్బలో తీర్చవచ్చు.

"ఏమిటి, బాబూ! నా మీ దిలా అనుగ్రహం కలిగింది?" దూరంనుంచే వెంకటరామయ్యగారిని చూసి అడిగాడు సుబ్బిశెట్టి. "రెండు మూడు, వేలు రొక్కం కావాలయ్యా." అడిగాడు తను.

"ఉన్నపళంగా వేలకొద్దీ నా దగ్గరెలా గొత్తది, బాబయ్యా" అని సనిగి, "అబ్బాయిగా రొచ్చినారా? తణుకా మీద పంతకానికి?" అడిగాడు.

"ఏం, పంతకం చేస్తేనే గాని వస్తు నమ్మలేవా? అన్ని భూములూ నీ దగ్గరున్నాయి. అంత బంగార ముంది." ఆవేశంగా అన్నాడు వెంకట్రామయ్య.

"కావచ్చు, బాబయ్యా! నా కాడిప్పుడు డబ్బు నేదయ్యా! మరో కాడ సూసుకోండి." తీవ్రంగా చుట్ట వెలిగిస్తూ అన్నాడు.

ఛీ! ఛీ! ఇంతకాలం పీడి పల్లోనా తను పడిపోయాడు! హుం. జన్మలో వీణ్ణి నమ్ముకూడదు. కోపంతో లేవబోయాడు. కాని, ప్రస్తుతం తన అగత్యం గడిచేదెలా? పోనీ, ఒక భూమి అమ్మకం పెడితే? మళ్ళీ పర్దుకుని కూర్చున్నాడు. "పోనీ, పెట్టే, ఆ చెరువు కింద భూమి నువ్వే ఏదో ఖరీదు అనేసి తీసుకోకూడదూ?" అన్నాడు ఆశగా. "ఏమిటి, బాబూ! దాని ఖరీదు ఏడెనిమిదేలు సెయ్యదు. నా పట్పుగా పన్నెండే లిచ్చినాను. తెలివి తక్కువ ముండా కొడుకుని — ఎక్కువిచ్చినాను. ఇప్పుడు గాని మీ ర దిడిపిచ్చుకపోలే -నా నే గంగలో దూకడవా అని హెచ్చ్రిన్నాను. బాబ్బాబూ! మీకు పుణ్యముంటాది. ఏదికేనా అమ్మాసి నా డబ్బు నాకు తీర్చండి" అన్నాడు సుబ్బిశెట్టి.

అమ్మితే అడిపి, కొంటే కొరివి అన్నారు. ఎకడా పాతికవేలు చేసే భూమిని నా ఉంటున్న ఊట లివి. వైరాగ్యంగా నవ్వుకున్నారు వెంకటరామయ్యగారు. పోనీ బంగారం అమ్మేస్తేనో! అమ్మో! అని దూరుకుంటుందా? ఒక వేళ అమ్మితానంటే మాత్రం వీడు అసలుకీ, వడ్డీకీ ఆ వచ్చిన డబ్బు సరిపోయిందనడం మానేస్తాడా? ఎంత మోసగాడు!

మౌనంగా కొట్లోంచి పైకి వచ్చేసి భారంగా అడుగు లేసుకుంటూ ఇంటికి వెళ్ళాడు.

"మామయ్యా! ఒక్క పాతిక కావాలి. వెంటనే అప్లికేషన్లు వెళ్ళిపోవాలి." కీఫిలోపే ఎదురయ్యాడు ఆంజనేయులు.

"ఏ అప్లికేషనూ అక్కరలేదు. ఏ ఉద్యోగం వస్తేమాత్రం మ వ్వెంతకాలం చేసియ్యాలి! వెలవెలా నా కిదో దండుగేమిటి?" విసురుగా సమాధాన మిచ్చి లోపలి కెళ్ళిపోయాడు.

పసారాలో మర్నాడు పరీక్షకని అవి స్లిప్‌లు కత్తిరిస్తున్నాడు.

"ఏరా, శుంఠా! ఇదే నేమిటి చదువు? అందుకే నేమిటి క్లాసు మూడేసి సంవత్సరాలు?" అంటూ దభీ దభీ మని వీపు మీద రెండు వడేశాడు. విసురుగా తోసి కడుగు పెట్టాడు. నీళ్ళ ఏదో తడవుతూంది. "అమ్మాయ్! మంచినీళ్ళియ్యి" అని తనన్నా కూడా వివేచించకోకుండా ఆ చపకబారు సాహిత్యంలో తీసుకెళ్ళిపోయింది. గొంతు పెద్దది చేసి, "అసలు నీ న్నా థర్డ్ ఫారమ్ వరకైనా చదివించడం దండుగే. అటు ఇంట్లో అమ్మకి తోడు పడవు. ఇటు మరచిపో ఛిమ్మన్నాడా మాటా వినిపించుకోవు. ఏదేనా ఎక్కువ కిందుటిలో పుస్తకాలు అలా [illegible]

చదువుతుంటావు.'' అంటూ వంటిం ట్లోకి వెళ్ళాడు. ఆవిడ రివ్వ లడ్డు చేస్తూంది. ''ఏమే, ఇవేం పందదార కోటా రోజు అనుకున్నావా, లేకపోతే ఎక్కడబడితే అక్కడ దొరుకుతున్న దను కున్నావా? నిన్న పైసూర్‌పాక్ చేశావు. మొన్న బిలేబి. ఈ వేళ ఇవా? ఈ నెల వింటి కోటాలో వచ్చిన అయిదు కేజీలే నెలక వాడాలి. అంతేగాని బ్లాకు మార్కెట్‌లో పావు కేజీ తెప్పించినా సహిం చను. మనం అక్షాధికారుల మనుకున్నా వేమి లేవు? సగం భూములు తణఖాలో ఉన్నయే, తణఖాలో'' అని బిందెలోని గ్లాసుడు నీళ్ళు తీసుకుని గిడగిడా తాగేసి, సరిసరా పీఠిలో కెళ్ళిపోయి పాలు కుర్చీలో కూలబడ్డాడు. 'ఏమిటీ ఈయన ఈవేళ ఇలా మాట్లాడు తున్నారు? తను కాపరానికి వచ్చిన దగ్గ ర్నించీ ఏనాడైనా ఇలా మాట్లాడారా?' ఒక్కసారి వెళ్ళిపోతున్న భర్తవేపు చూసి, 'అవును, ఓర్మికి కూడా హద్దుంది. ఆయన ఏ విషయంలోనూ కలగజేసుకోవడంలేదని తను మరీ ప్రతి విషయంలోనూ తన ఇష్టం వచ్చినట్టు నడుస్తూం దీ మధ్య.' కాపరానికి వచ్చింది మొదలు తను పెట్టిన విపరీతపు ఖర్చులన్నీ ఆమె మనసులో మెదిలాయి. 'అవును. పంచదార పైని జెప్పిస్తే కె. జి. ఐదు రూపాయలట. ఎక్కింటి వెంకాయమ్మగారు కోటా పంచదార రెండు కె. జి. లూ చాలక మధ్యాహ్నం కాఫీ కూడా మానేశారట' లనుకుంది అనిడ.

'హుం! నాన్నగా రెప్పుడైనా ఇలా తనని అన్నారా! అవును. అమ్మకేనా పాయ పడకుండా ఎవరుమాత్రం ఏమనుకుండా ఉంటారు? రోజల్లా ఇలా కూర్చోవడం తప్పించి ఖురే పనీ లేదు. అబ్బ విసుగే స్తూంది. ఎక్కింటి రమ నయం. అటు చదువు మానాన చదువూ చదువు తూంది. సెంటర్‌లో కుట్లూ నేర్చు కుంటూంది. జాకెట్లూ, బాడీలు తనని తనే కట్టుకుంటుందిట. అన్నయ్య చెప్పి నట్లు నేనూ నేర్చుకుంటేనో? ఓ సారి అన్నయ్య వప్పీసరికి — ''అన్నయ్యా! నాకు మిషన్ కుట్టడం వచ్చేసింది'' అని చెపితే అన్న యెంత ఆశ్చర్యపోతాడో! రెప ట్టించే లమ్మి నడిగి వెళ్ళి నేర్చుకుం టాను' అనుకుంది సీత.

'ఎప్పుడేనా ఇలా కనురుకున్నారా నాన్న? అవునులే, రెండేళ్ళూ ఇలాగే చద వడం మానేసి స్లిప్‌లని నమ్ముకుని కూర్చు న్నాడు తను. సమయాని కవి పనిచెయ్యక తను పరీక్షలు తప్పడం జరుగుతూంది. క్రిందటే డిలాగే స్లిప్ కొడుతూ పట్టు పడబట్టే గదా రజనీకుమార్‌ని డిబార్ చేశారు? ఎప్పుడైనా దొంగదారి మంచిది కాదు. ''ఒరేయ్, సాయంత్రం వేళ రారా! నీ క్లాసు పిల్లలకి ట్యూషన్ చెపు తున్నాను. విందువుగాని'' అని పెద్ద మామయ్య ఎన్నిసార్లు చెప్పినా తను విన్నాడూ? ఈ వేళ వింటి జాగ్రత్తగా చదువుతూ, ఈ సంవత్సరం పస్టు మార్కులతో పాసై అందర్నీ ఆశ్చర్య సాగరంలో ముంచెయ్యాలి' అనుకున్నాడు రవి.

''చూశావా, రాధా, మీ నాన్న చేసిన గౌరవం! అస్లీ కేషన్లు పంపడానికి కూడా డబ్బియ్యడం మానేస్తున్నాడు. పైగా ఏమి టన్నాడో విన్నావుగా?'' అన్నాడు ఆంజనేయులు.

''జాపండీ మరి. ఆయనమాత్రం ఎంత కని భరిస్తాడు? మన పెళ్ళయిన రెండేళ్ళ లోనూ మీ రిలా ఉద్యోగం వదిలేయడం మూడోసారి. ఇద్దరు పిల్లలతో మన మిక్క డుండడమే కాకుండా, అన్నమానం ఇలా డబ్బడిగితే ఎంతకని సహిస్తారు? మీరు కొద్దికాలం మీ అన్నయ్యదగ్గరో ఎక్కడో ఉంటూ ఉద్యోగం సంపాదించుకు రండి'' అంది.

''ఇక్కడయితే కాలుమీద కాలు వేసుకు కూర్చోవచ్చునుకున్నాను గాని, ఇంత అవమానం జరుగుతుం దనుకో లేదు. అన్నట్టు మొన్ననే మా పోస్టు మాస్టరు ఉత్తరం రాసేడులే — 'మీ రిజిస్ట్రేషన్ పైకి పంపలేదు. వెంటనే వచ్చి ఉద్యోగంలో చేరండి. ఉద్యోగం మానుకోవడ మంత తెలివితక్కువ తనం మరోటి లేదు' అని. పోయి అందులోనే జాయినవుతాను'' అన్నాడు ఆంజనేయులు.

'అమ్మయ్యా! ఇన్నాళ్ళ కీయనకి జ్ఞానం వచ్చింది' అనుకుంది రాధ.

నాన్న సీతనీ, రవినీ పెట్టిన చీవాట్లు విని గబ్బి బిళ్ళ ఆడుకుంటున్న గోపి, విజయ, నీల కిక్కురుమనకుండా తమ పుస్తకాలు తీసుకుని మెల్లిగా తండ్రికి వినిపించేలా చదువుకోవడం ప్రారంభిం చారు.

వాలుకుర్చీలో ఆలోచిస్తూ పరధ్యా నంగా కూర్చున్న వెంకటరామయ్యగారు— ''ఏమిటండీ, బావగారూ? ఇంతలా ఆలోచి స్తున్నారు?'' అన్న మాటతో కళ్ళు తెరిచారు. ఎదురుగా గురునాథం. కుర్చీ చూపిస్తూ, ''నేనే ఇంకా పద్దామనుకుం టున్నానోయ్ నీ దగ్గరికి. ఇంతట్లోకి నువ్వే వచ్చావు! నాకు ఉద్యోగం చెయ్యాల నుందోయ్. కనీసం కోమటి గిరైనా సరే. ఎక్కడేనా దొరుకుతుందేమో చూద్దూ. నువ్వు చెవి నిల్లు కట్టుకుని పొరిసినంత కాలం పెడచెవిని పెట్టాను. నా కీ ఉప కారం చేసి పెట్టవోయ్'' అంటూ గురునాథం చేతులు పట్టుకున్నారు ప్రాధేయపూర్వకంగా.

నేరము — శిక్ష

నేరము, శిక్ష-రెండూ ఒక కొమ్మకు కాచే ఫలాలే. సుఖాలు అనే ఆకుల చాటున కనిపించకుండా ఉంటె నేరం. బయట పడుతుంది శిక్ష.

—ఎమర్సన్

''కోమటి గుమాస్తా ఉద్యోగాలు మాత్రం ఖాళీగా ఉన్నాయా? అం! అన్నట్టు సినిమాహాల్లో టిక్కెట్లమ్మడం వగైరా చెయ్యగలరా?'' అన్నాడు గురు నాథం, చేతులు విడిపించుకుంటూ. ''ఏ పన్నైనాచేస్తా, బావా! కాటలు పెడ చెవిని పెట్టినందుకు ఇ బాగా బుద్ధి వచ్చింది'' అన్నాడు.

''ఇదివర కా ఉద్యోగం ఒక కుర్రాడు చేసేవాడు. వాళ్ళ మేనమామ— 'మద్రాసు వచ్చేయి నీ కింకా మంచి జాబ్ వేయిస్తా' నని ఉత్తరం రాశాడుట. ఈవేళే బయలుదేరి వెళ్ళిపోయాడు. ఇప్పు డా ఉద్యోగం ఖాళీయే. కానీ, ఈ విషయం అందరికీ తెలిసిపోయింది. చాలా మంది దానికోసం ప్రయత్నిస్తున్నారు కూడా. మనమూ ప్రయత్నిద్దాం. ఆ సోఫ్వయిటర్ కొడుకు లిద్దరు నా శిష్యులే కదా? వెంటనే అయన్ని కుసు కుని చూద్దాం'' అన్నాడు కుర్చీలోంచి లేస్తూ గురునాథం. లోపలికి — ''ఏమేవ్! నే నలా వెళ్ళొస్తా'' అని ఒక్క కేక వేసి, అత న్ననుసరించాడు వెంకట్రామయ్య.

* * *

సాయంత్రం ఐదు దిగిన రామాని కెవరూ ఎదురు రాలేదు. తను ఎస్తాడని ఎవరికేనా తెలుస్తేగా? సంచి పట్టుకుని ఇల్లు చేరుకున్నాడు. ఆలవాటుప్రకారం వీధి కుర్చీలో నాన్నగారు కనిపించలేదు. ఎక్కడికో వెళ్ళి ఉంటారనుకొన్నాడు. చిన్న పిల్లలు ముగ్గురూ గడగడా చదువు తున్నారు, లోపలి వీడిలో కూర్చుని. ఆశ్చర్యంగా ఉందే! ఏనాడైనా ఇలా చది వారా! ఎప్పుడూ ఇరుగు పొరుగు పిల్లలతో తగువులాడ్డమే గాని? అనుకున్నాడు మనసులో. పుస్తకంలోంచి ఒక్క సారి చూసి, ''అమ్మా! అన్న యొచ్చేడు'' అంది నీల గట్టిగా. ఆ మాట విని పిల్లని చంక నెత్తుకుని రాధ, చేల్తో కర్రెరతో సీతా రెండు పైపుల నించీ ఒకేసారి వచ్చారు.

''ఏమి టీ అవతారం?'' అన్నాడు సీతనీ, అక్కడే చదవనిరాట కల్పిస్తూన్న పాత గుడ్డనీ చూస్తూ. ''మరేమో బి. ఎస్. అమ్మగారం చెప్పినంటే పేర్లు గుర్తుగా పెడుతుంటారు. అందుచేత ఇంటి దగ్గర పాతని పల్చగారించి ప్రాక్టీస్ చెయ్యండి, వేగం పెరుగుతుందన్నా రన్నయ్యా! అందుచేత కత్తిరిస్తున్నా'' అంది.

''అయితే, సెంటరుకి వెడుతున్నావన్న మాట'' అని, రాధతో — ''బావగా రేరి?'' అన్నాడు. ''మా ఆ రెస్టిపోయా రన్నయ్యా! పనం ఆ పోస్టు మేస్టా రెంత మంచినా రనుకున్నావు! 'నువ్వు పెడచేవే వచ్చి ఉద్యోగంలో జాయినయిపో, ఈ బారం రోజులా లీవు కింద లెక్క చూస్తాను' అని దాతా రన్నయ్యా. ఏ కన సున్నారో అంటున జాయినయిపోయారు. నిన్నటినే ఉత్తరం కూడా రాశారు ఏమో, ఎల్లుండో వచ్చి నన్ను తీసికెళతానని'' అంది రాధ. ఓ పైన గడ! అంజనేయు లేనా ఇలా మారిపోయింది! అనుకున్నాడు రామం. అప్పుడే పుస్తకాలు పట్టుకుని లోపలి కడుగు పెడుతున్న రవిని చూశా. విపరీతంగా ఆశ్చర్యపోయాడు. ఈచ ళ్ళుపుడు ఏ టెప్పుడైనా పుస్తకం పట్టాడూ అనుకుని, ''ఎక్కడినించి రా రాడం'' అని అడిగాడు. ''పెద్ద మామయ్య దగ్గరికి చదువుకుందికి వెళ్ళాను. ఎంత బాగా చెబుతా డనుకున్నావు మామయ్యా! ను వ్విదేనా రాడం?'' అన్నాడు.

ఇంటట్లోకి ''నాన్న'' అంటూ అమ్మ వచ్చి భుజం పట్టుకుని, ''పదరా కాళ్ళూ చేతులూ ముఖం కడుక్కో. భోజనం చెద్దు గాని. ఎప్పుడు తిన్నావో ఏమో?'' అంది. ''నాన్నగారు రాసీ'' అన్నాడు. ''అయనతో కుదరదురా. ఎనిమిదికి సరిగ్గా వచ్చి పది నిమిషాల్లో భోజనం చేసి వెళ్ళిపోతారు.'' ''ఏ మంటే!'' ఆశ్చర్యంగా అడిగాడు. ''పినిమా హాల్లో పనిరా! 'మీ కీ వయసులో ఎందుకండీ శ్రమ' అంటే వినరు గదా! కాఫీ లాగి మధ్యాహ్నం రెండుకి వెళ్ళి మ్యాట్ని టిక్కట్లమ్మి, ఆ తరవాత ఫస్టు షో టిక్కట్లమ్మి, మధ్యని వచ్చి భోజనం చేసి వెళ్ళి సెకెండ్ షో టిక్కట్లమ్మితారు. శని ఆదివారాలు వచ్చేయంటే ఊపిరేసలవ దనుకో'' అంది.

'ఓ! ఇల్లంతా ఒకేసారి మారిపో యిందే!' ఆశ్చర్యంగానే భోజనం చేశాడు. పిల్లల భోజనాలు పూర్తయ్యేసరికి వెంకటరామయ్యగారు వచ్చారు. వీధి లోనే రామం ఎక్కాడని తెలిసింది. భోజనం చేస్తూ పక్కని మరో పీట వేసుకుని రామాన్ని కూర్చోమన్నారు. ''బాబూ! నువ్వు మరి ఉద్యోగానికి ప్రయత్నించ వద్దు. సెకెండ్ ఇయర్ పరీక్షలకి బాగా చదివి పాసై, పైనలియర్‌లో జాయినయి పోయి చదువు. ధాన్యం ఇంటి ఖర్చుకి సరిపోతాయి కదా? వెలవెలా నా కిక్కడ వచ్చే జీతం మీట ఇరవై. నీకు పంపి స్తాను. ఆ తరవాత ఎమ్. ఎ. కూడా

కాలేజీతోనే చదువుపుడు గాని" అన్నారు. "నాన్నగారూ!" అన్నాడు రామం ఆశ్చర్యంగా. "అవును, బాబూ! హాయిగా చదువుకోవలసిన వయసులో నిన్ను ఉద్యోగంలో పెట్టాను. అయినా, ప్రైవేటుగా చదువుతున్నావు. ఆనవల ఉద్యోగం, ఇవతల చదువు. నీ వెందుకురా, బాబూ, ఇంత బాధ పడుతుండగా?" అన్నారు అప్యాయంగా. "ఏభీ మన భూములు బాలుగు తణాలూ పెట్టాం కదా? అందులో రెండు భూములమ్మాసి, తక్కిన రెండు భూములగా, బంగారం విడిపించేద్దాం. ఇంకా నీ! ఇష్టదూలన్నీ ఉత్తరం రాద్దామనుకుంటున్నాను. ఇంతకుముందే నువ్వు వచ్చావు" అని ఆయన అనేసరికి తను మేలుకున్నాడా, లేకపోతే అది కలో అని అనుమానం వచ్చింది. గిల్లి చూసుకుని అది నిజమేనని దృఢ పరుచుకున్నాడు.

"ఏం, బాబూ, మాట్లాడవు? నెలకి మాట ఇరవై చాలు ఏంటావా? చాలకపోతే బంగారం అమ్మైనా నీకు పంపిస్తాం. చదువుకో" అంది. రెండు రోజులు బంగారం దాచాం చేసే భరించలేని అమ్మేనా ఇలా మాట్లాడుతూంటే ఒక్కసారి తేరిపార చూసి, "అది కాదమ్మా" అన్నాడు నసుగుతూ.

"మరేమిటి" అన్నారు నాన్నగారు. "ముందు మీ క్షమిస్తానంటే చెబుతాను" అన్నాడు రామం. "ఏమిటి, బాబూ?" అన్నారాయన. "నా ఉద్యోగం పోలేదు. పైగా చిన్న ప్రమోషన్ కూడా వచ్చింది. ఏభై రూపాయలు జీతం ఎక్కువైంది. మీతో అబద్ధమాడాను" అన్నాడు. "ఆ!" అంటూ ఇద్దరూ ఒకేసారి ఆశ్చర్యపోయారు. "మీరు నాకు పంపిస్తానన్న నూట ఇరవై బాంకులో రెండేళ్ళకి రికరింగ్ డిపాజిట్ చెయ్యండి. నేనూ నెలకి అరవై కడతాను. మొన్న మీరు వచ్చిన రెండు వేలకీ మరో వెయ్యి జత చేసి మూడువేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాను. అంతా కలిపి ఏడెనిమిది వేలవుతుంది. రెండేళ్ళలో నీత పెళ్లి చేసేవచ్చు. నేను బి. ఎ. ప్రైవేటుగానే చదువుతాను. ఎమ్. ఎ. కష్టం కాబట్టి అప్పు డాలోచిద్దాం" అన్నాడు. "అలాగే, బాబూ" అన్నారాయన.

"ఓరి భడవా! ఎంత అబద్ధ మాడేవురా!" అంటూ లోపలికి ప్రవేశించాడు గురునాథం. "నాకు పైమవుతోంది, బావా, రేపు మాట్లాడుకుందాం!" అంటూ జోడు వేసుకుని వీధిలోకి వెళ్ళిపోయారు వెంకటరామయ్యగారు. అలా వెడుతున్న తండ్రిని చూసి తెలియకుండానే చిన్న కన్నీటి పొర వచ్చింది రామానికి. ☆



కాలసర్పం

కాశీరాజ్యాన్ని బ్రహ్మదత్తుడు పరిపాలించే రోజల్లో చిత్రకూట పర్వతం మీద హంసలగుంపు ఒకటి నివసిస్తూ ఉండేది. ఆ కాలంలోనే బోధిసత్త్వుడు హంసగా జన్మించాడు. ఈ హంస లక్షణాలతో పాటు అపరిమితమైన సౌందర్యంతోపాటు అపరిమితమైన వేగం కలిగి ఉండడం చేత, హంసల గుంపుకి నాయకత్వం వహిస్తూ 'రాజహంస' అయింది.

ఒకనాడు 'రాజహంస' తన గుంపుతో సరోవరంలో విహరించి ఇంటికి మరలుతూ కాశీరాజ్యంగుండా రావటం తటస్థించింది. బ్రహ్మాండమైన ఆ హంసల గుంపును చూస్తే, కాశీరాజ్యమంతటా బంగారు చాందినీ పరిచినట్లయింది. కాశీరాజు హంసల గుంపును చూసి ఆశ్చర్యపోయాడు. ఆ హంసలలో కెల్లా చుక్కలలో చంద్రుడిలా వెలిగిపోయే 'రాజహంస' కాశీరాజును ఎక్కువగా ఆకర్షించింది. ఆ రాజహంసలో మంచి శీవి, తేజస్సు మొదలైన రాజలక్షణాలు ఉండడం గమనించి కాశీరాజు 'రాజహంస'ను సపరివారంగా ఆహ్వానించాడు. రాజహంస తన పరివారంతో సహా కొన్నాళ్ళు కాశీరాజు ఆతిథ్యాన్ని స్వీకరించింది. 'రాజహంస' అపరిమితమైన వేగం కలదని రాజు మిగతా హంసల వలన విని, రాజహంస వేగం ఎంతటిదో చూడాలని ముచ్చటపడ్డాడు. రాజహంసకు తన కోరికను తెలియజేశాడు. రాజహంస సరేనని చెప్పి, "రాజా! నీ రాజ్యంలో మెరుపు మెరిసేటంత వేగంగా బాణం వదలగల విలుకాండ్రు ఉంటే వారిలో నలుగురిని ఇక్కడికి రప్పించు" అంది. రాజు ప్రతిభావంతులయిన నలుగురు విలుకాండ్రను పిలిపించాడు.

ఉద్యానవనంలో ఒక నిలువెత్తు ఎత్తు స్తంభం ఉంది. నలుగురు విలుకాండ్రనూ స్తంభానికి నాలుగు వైపులా నిలబెట్టింది రాజహంస. తరవాత తన మెడకు ఒక గంటను కట్టుకుని, స్తంభం పైన కూర్చున్నది.

"నేను సంజ్ఞ చేయగానే మీరు నలుగురూ బాణాలు వదలండి. నేను ఎగిరి వెళ్ళి, మీ ఒక్కొక్కరి బాణం తెచ్చి మీ ముందు పెడతాను. కాని, మీరు నన్ను కంటిలో చూడాలంటే ఓలుపడదు. నా మెడలో గంట నప్పుడు నల్లనే నా గమనాన్ని తెలుసుకోగలరు" అంది రాజహంస. ఆ ప్రకారమే కను మూసి, తెరిచేటంతలో విలుకాండ్రు వదిలిన నాలుగు బాణాలనూ తెచ్చింది రాజహంస. రాజు ఆశ్చర్యభరితుడయ్యాడు.

"రాజా! ఇది నేను చెల్లగా విడిచిపెట్టిన వేగం అన్న మాట. ఇక, దీన్నిబట్టి నా అసలు వేగం ఎటువంటిదో ఊహించగలవేమో ప్రయత్నించు" అంది.

"పక్షిరాజా! అపూర్వమైన నీ వేగం ఎటువంటిదో మచ్చు చూడగలిగాము. ఇంతకు మించిన వేగం మరెవరికైనా ఉందా?" అని రాజు ప్రశ్నించాడు. అందుకు రాజహంస— "లేకేమి? నా కన్నా వెయ్యి రెట్లు వేగంతో పరుగు తీసే మహాశక్తి ఒకటి ఉంది. అదే కాలసర్పం. ఈ ప్రపంచమందలి జీవులను వర్ణించలేనంతగా ప్రచండ వేగంతో నాశనం చేస్తున్నది" అంది. ఆ మాటలకు రాజు భయంతో కంపించిపోయాడు.

అప్పుడు 'రాజహంస' రూపంలో ఉన్న బోధిసత్త్వుడు చిరునవ్వుతో కాశీరాజుకు ఈ విధంగా తత్త్వబోధ చేశాడు:

"మహారాజా! కాలసర్పం ఒకటి ఉన్నదని తెలిసి ప్రవర్తించేవాళ్ళు కాలసర్పానికి భయపడవలసిన అవసరం లేదు. నీతిమంతుడవై, ధర్మాత్ముడవై పరిపాలన సాగించేటంత వరకూ నీకు ఎవ్వరి వల్లనూ, ఎట్టి భయమూ లేదు. కనుక నీ విధులు నీవు సక్రమంగా నెరవేర్చుకోగలిగితే నీకు మరణంకూడా మంచి ఫలితాన్నిస్తుంది. మృత్యోర్మా అమృతం గమయ!" రాజహంస రూపంలో ఉన్న బోధిసత్త్వుడు చెప్పిన ప్రకారం కాశీరాజు ధర్మపరిపాలన చేసి కీర్తి గడించాడు.

(జాతక కథ ఆధారం)